విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189

TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | సోమవారం 8 జులై 2024 | పేజీలు : 4 వెల : రూ.2

# నెరవేరిన రుద్రంగి ప్రజల చిరకాల వాంఛ..



**-కొన్ని సంవత్సరాల కల నెరవేరుతున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు**

**వేములవాడ, జూలై 07 (మన వార్త ప్రతినిధి నందు రావు):** జిల్లా కలెక్టర్ తో కలసి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణనికి భూమి పూజ నిర్వహించిన ప్రభుత్వ విప్ అందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదనీ తెలిపారు.ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజలంతా కలిసి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్పుగా మరో మెట్టు ఎక్కించారు.మీ ద్వారా వచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ మీకు సేవకుడిగా ఉంటూ మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తా.మన గ్రామ ప్రజల చిరకాల కోరిక అయినటువంటి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తాం.

## లక్నవరం చెరువు తుమును పరిశీలించిన మంత్రి సీతక్క..



**భూపాలపల్లి, జూలై 07( మన వార్త ప్రతినిధి):** గోవిందరావుపేట మండలం లోని లక్నవరం చెరువు మత్తడి ని పంచాయితీ రాజ్ ,గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదివారం పరిశీలించారు.తూము మత్తడి లీకేజీ లు లేకుండా మరమత్తులు చేపట్టడం జరిగిందని రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఆర్ పి ఎస్ ఫ్యాషన్ షాప్ నీ ప్రారంభించిన రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 7 (మన వార్త ప్రతినిధి సిహెచ్ వెంకటేశ్వర్లు)** కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం పోస్టఫిస్ రోడ్డు లో రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఆర్ పి ఎస్ ఫ్యాషన్ షాప్ నీ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అద్యక్షులు నూకల రంగారావు,పాల్వంచ పట్టణ మండల అధ్యక్షులు చారి, కట్ట సోమయ్య,నాయకులు చింత నాగరాజు,యూత్ నాయకులు యమ్మనా భాను తేజ, షోషల్ మీడియా కొకో ఆర్డినేటర్ షఫీ తదితరులు పాల్గొన్నారు

## ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు...



**జమ్మికుంట, జూలై 07( మన వార్త ప్రతినిధి):** ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు కవ్వంపల్లి స్వామి అధ్వర్యంలో జమ్మికుంట మండలం నాగురం గ్రామంలో పార్టి శ్రేణులు పార్టి జెండా ఎగురవేసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కవ్వంపల్లీ స్వామి మాదిగ, గ్రామ కమిటీ అధ్యక్షులు కావ్వంపల్లి నవీన్, కావ్వంపల్లీ రాజేందర్,మోతే శంకర్, చెరుకు కరుణాకర్, పొన్నాల శ్రీనివాస్,చెరుకు రాజేందర్, చెరుకు శివ,కవ్వంపల్లి రవి, చెరుకు సంపత్,కవ్వంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో మన వార్త దినపత్రిక సమావేశం..



**వేములవాడ, జూలై 07(మన వార్త ప్రతినిధి ):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణంలో మన వార్త దినపత్రిక సమావేశం పత్రికా యాజమాన్యం సీ ఈ ఓ భూపతి సంతోష్ అధ్యక్షతన వేములవాడలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకని భాను,జిల్లా అధ్యక్షులు వర్ధవెల్లి స్వామి గౌడ్, వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు గసికంటి అరుణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధులు జర్నలిస్టు అని అన్నారు.ప్రస్తుత సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు. అనంతరం భూపతి సంతోష్, ఏబూసి సంపత్ లు మాట్లాడుతూ వార్తల పరంగా ప్రజల సమస్యల పరిష్కారానికే ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంస్థలో పని చేసే పాత్రీకేయులు పలు ప్రాంతాల నుంచి సమావేశానికి హాజరయ్యారు. వార్త పరమైన విషయాలను చర్చించారు. పాత్రికేయుల సందేహాలను యాజమాన్యం నివృత్తి చేశారు. పత్రిక యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం పాత్రికేయులకు యాజమాన్యం షిల్డ్ లు అందించారు.తదనంతరం మన వార్త పత్రికా యాజమాన్యాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మన వార్త దినపత్రిక యాజమాన్యం సీ ఈ ఓ భూపతి సంతోష్,డైరెక్టర్ యేభూసి సంపత్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి దెబ్బటి ప్రవీణ్, నియోజకవర్గ ఇన్చార్జ్ నందు రావు,సంతోష్, సాయి,దేవేందర్,పాల్గుణ, రాము, వెంకటేశ్వర్లు, మహేష్,సంతోష్, బాలరాజు, స్థానిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజుల స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చందుర్తి మండల్, జూలై7 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** చందుర్తి మండలం సనుగుల శ్రీ భూదేవి శ్రీదేవి గోవిందరాజుల స్వామివారిని ఆదివారం రోజున ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు మహిళలు రైతులు యువకులు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ స్వామి వారిని వేడుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అబ్దుల్ షకీల్ కు నివాళులు అర్పించిన గెల్లు శ్రీను..



**వీణవంక,జూలై 07( మన వార్త ప్రతినిధి):** వీణవంక మండలం చల్లూరు గ్రామానికీ చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ షకీల్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు

## చంద్రబాబు సమావేశం కు తరలివెల్లిన

**వేములవాడ టిడిపి నియోజక**



వేములవాడ జూలై 07 ( మన వార్త ప్రతినిధి ) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ కు ఆదివారం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ని కలిసిన టిడిపి వేములవాడ మండల అధ్యక్షుడు చింతలకోటి రామస్వామి గౌడ్, ఆధ్వర్యంలో కలిశారు. అనంతరం టిడిపి తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కని నరసింహులుకు వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ప్రసాదం అందజేశారు. అలాగే టిడిపి సీనియర్ నేత అరవింద్ గౌడును కలిసి, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో వీర్నాల వెంకటేశం, కోనరావుపేట అధ్యక్షులు అంజగౌడ్, సీనియర్ టిడిపి నాయకులు బొల్లారం దేవయ్య, ఎర్రం రవీందర్, భాస్కర్, వేములవాడ మండలం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సమిష్టి కృషితోనే దోమల నివారణ సాధ్యం..



**– జడ్పీ హేమంత్,కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి...**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 7, (మన వార్త)** దోమల నివారణకు అందరూ కలసి బాధ్యతగా భావించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇంట్లోను, ఇంటి ఆవరణంతో పాటు కాలనీలలో ఎక్కడ కూడా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. నీటి నిల్వలనే దోమలు ఆవాసాలుగా చేసుకొని జనాలకు నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు.దోమ కాటుతో మలేరియా,చికెన్ గున్యా, డెంగీ, తదితర రోగాలు వస్తాయన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఉప్పల్ గాంధీ నగర్ లో ఆదివారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో దోమల నివారణపై జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ హేమంత్, కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీ ఆంజనేయులు, సీనియర్ ఎంటామాలజిస్ట్ రజనీ,అసిస్టెంట్ ఎంటామాలజిస్ట్ నరేష్ రెడ్డి,బాకారం లక్ష్మణ్,సుక్క జీవన్, తోకటరాజు సిల్వర్ ప్రేమ్ కుమార్, బాకారం అరుణ్,సిల్వర్ నరసింహ,సుక్క లక్ష్మణ్, బండారి మద్దూరి కుమార్, ఎర్ర లక్ష్మణ్, పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో వైద్య సేవలు



**–ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**చందుర్తి మండల్, జూలై 7 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** జిల్లా ప్రజలందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.143 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం విప్ మాట్లాడారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదనీ తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ.ఎం.హెచ్.ఓ సుమన్ మోహన్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉపాధి



**చందుర్తి మండల్, జూలై 7: (మన వార్త ప్రతినిధి ముఖేష్):** మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పడి చేసిన స్కూల్ యూనిఫామ్ పంపిణీలో భాగంగా చందుర్తి మండల కేంద్రంలో రెండు సెంటర్లు ఉండగా అందులో ఒకటి మల్యాల గ్రామంలో ఉండగా మహిళలకు ఉపాధి కుట్టుమిషన్ సెంటరు ఇవ్వగా రెండవసారి మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు చాలా చక్కగా ప్రతిరోజు శ్రద్ధతో మహిళలు యూనిఫామ్ కొట్టి వివిధ గ్రామాలలో ఉన్న పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు .ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాకు ప్రత్యేకంగా ఉపాధి లభించినందుకు మా చందుర్తి మండల్ తరఫున ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము .ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు విస్తృత పరచాలి



**–కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య**

**గజ్వేల్ జులై 7(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ జనరల్ బాడీ సమావేశం ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య ,కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను విస్తృత పరచాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లేశం గౌడ్,సెక్రటరీ అజయ్ ట్రెజరర్ దొంతుల సత్యనారాయణ లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో లయన్ పరమేశ్వర చారి,లయన్ డాక్టర్ కుమార స్వామి,లయన్ గుడాల రాధాకృష్ణ,లయన్ సంజయ్ గుప్త, లయన్ ఎల్లం రాజు, టీచర్ సత్యనారాయణ,లయన్ సామా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## గురుపూర్ణిమ పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ జూలై 07 ( మన వార్త ప్రతినిధి )**ఆదివారం రోజున గురు పూర్ణిమ ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన వేములవాడ శాననసభ్యులు ప్రభుత్వ విప్. ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు.రాబోయే ఉత్సవాలలో ప్రజలందరూ ఘనంగా పాల్గొని శ్రీ. శిరిడి సాయిబాబా స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ శిరిడి సాయిబాబా సేవా సంస్థను .ట్రస్ట్ అధ్యక్షులు. వారాల దేవయ్య. మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ బింగి మహేష్ గారు ఉపాధ్యక్షులు కోనమ్మ గారి నాగరాజు. కార్యదర్శి గంప రాజేందర్ కోశాధికారులు కూర రమేష్ బండారి కుమార్. సంస్థ సభ్యులు . ఏం బేరి నర్సయ్య. తౌగరి . వెంకటేశం. తడగొండ కృష్ణస్వామి. రైకనపాట .శ్రీనివాస్. నాగుల యాదగిరి. పీచర.రవీందర్రావు. పాల్గొన్నారు. ఇట్టి క్యాలెండర్ ఆవిష్కరించినందుకు సంస్థ అధ్యక్షులు శ్రీ వారాల దేవయ్య సంతోషంతో ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యం..



**–ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, జూలై 07 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ప్రభుత్వ విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మండలం మర్రిపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రూ. 16 లక్షల అంచనాతో ఎనిమిది టాయిలెట్ల నిర్మాణానికి ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి శంకుస్థాపన చేశారు అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కింద పలు ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ రకాల మరమ్మతు పనులు చేయించిందని తెలిపారు. ఇప్పటికే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్బుక్లు పంపిణీ చేయించామని వివరించారు. అనంతరం ప్రభుత్వ విప్, కలెక్టర్ తో కలిసి కస్తూర్బా గాంధీ విద్యాలయ ఆవరణంలో పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని పాఠశాల విద్యాలయం బాధ్యులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటూ బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పేర్కొన్నారు. అనంతరం వారిద్దరు కలిసి వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిలో నిర్మాణంలో ఉన్న మర్రిపల్లి వంతెన పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన చేపట్టి వెంటనే అందుబాటులోకి తేవాలని అధికారులను ప్రభుత్వ విప్ ఆదేశించారు. పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ పంచాయతీరాజ్ ఈ ఈ సూర్య ప్రకాష్, జిల్లా అధికారులు, కస్తూర్బా గాంధీ విద్యాలయం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జాతిని బలోపేతం చేసింది మందకృష్ణ మాదిగ



**– కమలాపూర్ లో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**

**– ఎమ్మార్పీఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు**

**కమలాపూర్,జులై 7 (మన వార్త ప్రతినిధి )**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా ఎమ్మార్పీఎస్ కమలాపూర్ మండల అధ్యక్షులు పోడేటి రాజు మాదిగ ఆధ్వర్యంలో కమలాపూర్ మండల స్థానిక బస్టాండ్ ఆవరణలో మంద క్రిష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలుగా మాదిగల ఆత్మగౌరవం, మరియు మాదిగల హక్కుల కోసం పోరాటం చేస్తూనే, దళిత వర్గాలను సమన్వయం చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలనేది మందకృష్ణ మాదిగ ఏకైక లక్ష్యమని ఆయన అన్నారు. అందుకోసం మందకృష్ణ మాదిగ ని స్ఫూర్తిగా తీసుకొని మాదిగల హక్కులను కాపాడడం కోసం సమాజంలో మాదిగలకు ఒక ప్రత్యేక స్థానం సాధించడం కోసం, మరియు వర్గీకరణ విషయంలో మందకృష్ణ మాదిగ కి అండగా పోరాటం చేయాలని ఆయన అన్నారు. మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇసంపెల్లి రాజకుమార్ మాదిగ, ఇసంపెల్లి చంద్రమౌళి మాదిగ, ఇసంపెల్లి అనుదీప్ మాదిగ,ప్రభాకర్ మాదిగ, పుల్ల శాంతి కుమార్ మాదిగ, బిక్షపతి మాదిగ, కుమార్ మాదిగ,సాగర్ మాదిగ,ప్రవీణ్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..



**– 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పదవ తరగతి విద్యార్థులు.**

**జమ్మికుంట, జూలై 07( మన వార్త ప్రతినిధి)** సాంకేతిక పరిజ్ఞానం పెరిగి ఒకరినొకరు వాట్సాప్, ఫేస్ బుక్ లో పలకరింపులు తప్ప ఫేస్ టు ఫేస్ కలుసుకోలేని ఈ బిజీ లైఫ్ లో జమ్మికుంట గౌతమి పాఠశాలకు చెందిన 2008 - 09 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వినాయక గార్డెన్స్ లో 15 సంవత్సరాల తర్వాత విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్ననాటి చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకొని ఆప్యాయతను పంచుకున్నారు. అప్పుడు వారికి విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారితో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని, శాలువాతో ఘనంగా సన్మానించారు. జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదిగిన విద్య నేర్పిన ఉపాధ్యాయులది కీలకపాత్ర అని పాఠశాల స్థాయిలోనే విద్యార్థి క్రమశిక్షణ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతాడని ఎక్కడికి వెళ్ళినా పాఠశాల స్నేహితులు కట్టే కాలే అంతవరకు తోడుగా ఉంటారని ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు గెట్ టుగెదర్ ప్రోగ్రామ్స్ నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులు రమణారెడ్డి, మహమ్మద్ అంకూస్. గుండ్ల రమేష్, కృష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి, బాపురెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కోమల్ రెడ్డి, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజేందర్ రావు ను విమర్శించే అర్హత సునీల్ రావుకు లేదు..



**–కాంగ్రెస్ సీనియర్ నాయకులు గండి రాజేశ్వర్...**

**కరీంనగర్, జులై 7(మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రావు ను విమర్శించే అర్హత మేయర్ సునీల్ రావు కు లేదని గండి రాజేశ్వర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తస్మాత్ జాగ్రత్త నీది అంతా నీచ రాజకీయం, అవకాశవాద రాజకీయంతో పదవులు పొందే నీకు మాజీ ఎమ్మెల్యేజగపతి రావు కొడుకు రాజేందర్ రావునువిమర్శించే స్థాయి నీకెక్కడిదని ప్రశ్నించారు. నీ చరిత్ర ఎలాంటిదో అందరికీ తెలుసునని ఆయన ఎద్దేవా చేశారు. వ్యక్తిగత విమర్శలు మానుకోమనిసూచించారు. వ్యక్తిగత చరిత్ర లేకున్నప్పటికీ నీకు రాజకీయ బిక్ష పెట్టింది జగపతిరావు కాదా అని ప్రశ్నించారు. నువ్వు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఆకారపు భాస్కర్ రెడ్డికి రావాల్సిన మార్కెట్ కమిటీ చేర్మెన్ పదవిని నువ్వు లాక్కొని అనుభవించలేదా అని అన్నారు.మంచి వ్యక్తి అయిన రాజేంద్ర రావును అనడం సరైంది కాదని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో విశ్వా సనీయత లేక పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పనికిరాని తెలివి తక్కువ మాటలు మాట్లాడవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ లింగం పల్లి శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ గా మీర్జా ఆరిఫ్ నియామకం



**శంకరపట్నం,జూలై 07(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కాంగ్రెస్ పార్టీ కేశవపట్నం టౌన్ మైనార్టీ ప్రెసిడెంట్ గా మీర్జా ఆరిఫ్ బేగ్ నియామకం అయ్యారు.కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆరిఫ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తన మీద నమ్మకంతో పదవి అందించిందని,తన నియామకానికి కృషి చేసిన మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దుర్గం తిరుపతి. ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి, సీనియర్ నాయకులు కళ్ళేపల్లి రాజయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ అమీర్, సదానందం,షారుక్,అయాన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**శంకరపట్నం,జూలై 07(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మెట్ పల్లి గ్రామంలో ఆదివారం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్ ఆధ్వర్యంలో కేక్ కోసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్,ప్రధాన కార్యదర్శి కొయ్యడ అజయ్, కనకం సంపత్,ప్రశాంత్,నరేష్, రాజు,అజయ్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ



**గజ్వేల్ జులై 7(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ మండలం పిడిచేడుగ్రామంలో బిజెపి కార్యకర్త కనకయ్య ముదిరాజ్ భార్య శనివారం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందినది ఈ విషయం తెలుసుకొని ఆదివారంబిజెపి సీనియర్ నాయకులు ఏర్పుల వెంకటరమణ వారి కుటుంబాన్ని పరామర్శించివారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, కార్యకర్త కనకయ్యకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని వారన్నారు, ఈ కార్యక్రమంలో పిడిచేడిబిజెపి అధ్యక్షుడు బినమైన ప్రభాకర్, భాస్కర్ రెడ్డి,పుల్లా కరుణాకర్, మల్లయ్య, నేల కరుణాకర్, మన్నె పురుషోత్తం, నీలాఅశోక్, బి రవి,తదితరులు పాల్గొన్నారు

## ఎంపిటిసి రంగు వెంకటేష్ గౌడ్‌కు సన్మానం



**వేములవాడ, జూలై 07 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వట్టెంలా గ్రామంలో ఎంపీటీసీ రంగు వెంకటేశం గౌడ్ పదవి విరమణ జరిగిన క్రమంలో గ్రామ యువకులు ఆదివారం రోజు రాజేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు తదుపరి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు ప్రజా నాయకులు మొగిలి శ్రీకాంత్ సింగరేణి హరీష్ ఎగుర్ల వేణు సయ్యద్ అబ్బాస్ పొన్నాల అనిల్ కాసారపు మధు కాసారపు మహేష్ ఎనిగంటి రాజేష్ గుడిసె అజయ్ పెరుమల అనిల్ కాసర్ ఆఫ్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ హోం మేడ్ షాప్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



**గజ్వేల్ జులై (మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్ స్టేషన్ రోడ్డులోనీ మహతి ఆడిటోరియం పక్కన ఆదివారం శ్రీ కనకదుర్గ హోం మేడ్ షాప్ యజమాన్యం రాజు తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో అన్ని రకాల వ్యాపార సంస్థలతో పాటు వినియోగదారులు కోరుకునే విధంగా అన్ని రకాల పిండి పదార్థాలు నాణ్యమైన పిండితో మనం ఇంట్లో చేసుకునే విధంగా పదార్థాలను తయారు చేసి విక్రయించడం అభినందనీయమని వినియోగదారుల నమ్మకాన్ని నిజం చేయాలని నిర్వాహకులను చైర్మన్ కోరారు కేవలం ఆంధ్ర పట్టణాలలోని ఇలాంటి విక్రయ కేంద్రాలు ఉండగా నేడు మన గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసి ఉపాధి పొందడమే కాకుండా వీరితో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పించడం పట్ల కనకదుర్గ హోం మేడ్ నిర్వాహకులను చైర్మన్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, నాయకులు ఏం సి సంతోష్, సాయి, వినోద్, మహేందర్, తదితరులు ఉన్నారు.

## కురుమ నగర్ లో నూతన బంగారు మైసమ్మ దేవాలయ శంకుస్థాపన



**– కుర్మనగర్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు దేవాలయం చైర్మన్ నోముల మైసయ్య.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 7, (మన వార్త)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి కుర్మనగర్ కాలనీలో నూతన బంగారు మైసమ్మ దేవాలయం కోసం ఆదివారం రోజున కాలనీ వాసులతో కలిసి నోముల మైసయ్య భూమి పూజకు శంకుస్థాపన చేశారు. ఈ నూతన బంగారు మైసమ్మ దేవాలయ నిర్మాణం కోసం దేవాదాయ శాఖతో కలిసి తన సొంత స్థలంలో బంగారు మైసమ్మ ఉత్సవాలను గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. కురుమ నగర్ లో జనాభా ఎక్కువగా ఉండడంతో ఇప్పటికే ఉన్న బంగారం మైసమ్మ దేవాలయం చిన్నది కావడంతో ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని కాలనీ అధ్యక్షులు వ్యవస్థాపకులు నోముల మైసయ్య తన సొంత స్థలంలో అమ్మవారి గుడిని పెద్దదిగా నిర్మించుటకు పూనుకున్నారు. అలాగే కాలనీ సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధికై పాటుపడుతూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గుడి కోసం తన సొంత స్థలాన్ని ఇచ్చినందుకు నోముల మైసయ్యను కాలనీవాసుల%శ%దరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కొలుపుల ఆంజనేయులు,శీలం నరసింహ,ఎల్లం గౌడ్,మేడి యాదగిరి,తమతోజు బ్రహ్మచారి, జోగు కుమార్,మైల శ్రీశైలం,జోగు రాములు, కామెడీ శ్రీశైలం,జోగు నర్సింహా,కెమిడి సోమయ్య,జోగు భద్రయ్య,వెల్లిశాల యాదగిరి, దామెర రమేష్,పులిమామిళ్ల మల్లేష్, మురళి,కేమిడి యాదగిరి,జిట్టే మహేందర్,బాల్ రాజ్,వెంకన్న, శ్రీశైలం,అసర్ల శ్రీనివాస్,కాలగోపి,రాజు,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్,మేడి యాదమ్మ, విజయ,ఐలమ్మ,భాజా అబ్బయ్య, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అంబాల ప్రభాకం...



**ఇల్లందకుంట జూలై 7(మన వార్త ప్రతినిధి )** అనారోగ్యానికి గురైన శనిగరపు అనిల్ వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ తీసుకువెళ్లి చికిత్స జరుగుతున్న సమయంలో శనివారం సాయంత్రం మృతి చెందగా ఇల్లందకుంట మండలం కనగర్తి సొంత గ్రామానికి తీసుకురాగా విషయం తెలుసుకున్న నంది అవార్డు అంబాల ప్రభాకర్ ప్రభు అనిల్ మృత దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.చిన్నతనంలోని తండ్రి మృతి చెందడంతో తల్లి నర్సక్క సంరక్షణలో కాయ కష్టం చేస్తూ అనిల్ అల్లరి ముద్దుగా, కంటికి రెప్పల చూసుకుంటున్న సమయంలో అనారోగ్యంతో గురిగాక గత కొన్ని సంవత్సరాల క్రితం లక్షల రూపాయలు ఖర్చు చేసి ఎలాగైనా నా ఏకైక కుమారుణ్ణి బ్రతికించుకోవాలానే తపనతో పలు రకాల ఆపరేషన్ చేపించుకొని తన కుమారుడు అనిల్ ను బ్రతికించుకున్నానని కన్నీరు మున్నీరయ్యారు. తన తల్లికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు.

## శంకరపట్నంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శంకరపట్నం,జూలై 07(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగ జాతి అభివృద్ధి కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ జూలై 7న ఎమ్మార్పీఎస్ ఏర్పాటు చేసి, ఎస్సీ వర్గీకరణ జరపాలని అలుపెరుగని పోరాటం చేస్తున్న నాయకుడని అన్నారు. జెండా ఎగురవేసిన పిదప మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఇజం వెంకటస్వామి, సీనియర్ నాయకులు ఆడెపు నరసయ్య, కనకం శంకర్, దాసారపు భద్రయ్య, బొజ్జ రవి,కోడూరి మహేష్, యమునూరు నాగరాజు, చల్లూరి రాజేందర్, ఆరెపల్లి తిరుపతి,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి నగర్ కమ్యూనిటి హాల్ ప్రారంభోత్సవం...



**–ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 7, (మన వార్త)** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ లో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు,మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్, పీర్జాదిగూడ కార్పొరేటర్లు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు.అనంతరం సుభాష్ నాయక్ మాట్లాడుతూ ప్రజలను నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం అందుబాటులో ఉంటూ 2వ డివిజన్ ను పీర్జాదిగూడలో ఆదర్శవంతంగా అభివృద్ధి చేశానని,ముండ్ల కంపలతో అస్తవ్యస్తంగా ఉన్న సాయి నగర్ కాలనీని నేడు అందమైన సీసీ రోడ్లతో మెరుగైన డ్రైనేజీ సౌకర్యాన్ని కల్పించి అభివృద్ధి చేశామని అన్నారు. తన సోదరుడు కీర్తిశేషులు కేతావత్ గోపి నాయక్ స్మారకార్థం శ్రీ సాయి నగర్ కాలనీలో గణేష్ మండపాన్ని నిర్మిస్తానని సుభాష్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కార్పొరేటర్లు పలువురు నాయకులు శ్రీ సాయి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు బింగి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల నవీన్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.